LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైటథాన్ పరుగు టీ-షర్ట్ ఆవిష్కరించిన పీ వీ సింధు

***దీర్ఘకాలంగా మద్దతునిస్తున్న వివిఎస్ లక్ష్మణ్ విడియో సందేశం***

*వైటథాన్ రెటినోబ్లాస్టొమా (కంటి కాన్సర్) ఉన్న పిల్లలకొరకు అవగాహన పెంచడం*

*మరియు నిధులు సేకరించడానికి ఎల్విపిఇఐ నిర్వహిస్తున్న ఒక లక్ష్య-సంబంధిత పరుగు*

**హైదరాబాద్, ఏప్రెల్ 19, 2022: భారతదేశ గర్వకారణం, రెండుసార్లు ఒలంపిక్ మెడలిస్ట్ మరియు ప్రపంచ విజేత, బాడ్మింటన్ క్రీడాకారిణి మరియు పద్మ భూషణ్ పురస్కార గ్రహీత పీవీ సింధు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) నిర్వహిస్తున్న వైటథాన్ పరుగుకొరకు టీ-షర్ట్ ఆవిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ కోచ్ మరియు వైటథాన్ దీర్ఘకాల మద్దతుదారు వివిఎస్ లక్ష్మణ్ సందేశంకూడా ఉంటుంది. వైటథాన్ రెటినోబ్లాస్టొమా (కంటి కాన్సర్) ఉన్న పిల్లలకొరకు అవగాహన పెంచడం మరియు నిధులు సేకరించడానికి ఎల్విపిఇఐ నిర్వహిస్తున్న ఒక లక్ష్య-సంబంధిత పరుగు.**

2018లో ప్రారంభించిన **వైటథాన్ పరుగు** పిల్లలలో ప్రాణ మరియు దృష్టి హాని కలిగించే కంటి కాన్సర్ – రెటినోబ్లాస్టొమా త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకై అవగాహన కలిగించడానికి మరియు నిధుల సేకరణపై కేంద్రీకరించే **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ** వార్షిక లక్ష్య-సంబంధిత కార్యక్రమం. పిల్లల కళ్ళలో తెల్లని ప్రతిబింబం (తెల్లని కాంతి) రెటినోబ్లాస్టొమా అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి. ఈ పరుగుద్వారా, పిల్లల కంటిలో ఒక 'తెల్లని ప్రతిబింబం' ఉన్నట్లు గమనిస్తే, సత్వర వైద్య జోక్యం అవసరమైన కంటి కాన్సర్ లక్షణమని ప్రజలలో అవగాహన పెంచాలని ఎల్విపిఇఐ ఉద్దేశిస్తున్నది. ఈ పరుగుద్వారా సేకరించిన నిధులు రెటినోబ్లాస్టొమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత చికిత్స అందించడంలో సంస్థకు సహాయపడతాయి.

**వైటథాన్ పరుగు నాలుగవ ఎడిషన్ 2022 మే 8వ తేదీన హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో** నిర్వహించబడుతుంది. ప్రతి సంవత్సరంవలెనే, ఈ సంవత్సరంకూడా ఈ పరుగును **హైదరాబాద్ రన్నర్స్** మద్దతునిస్తున్నారు. పరుగులో మూడు శ్రేణులు ఉన్నాయి – 3 కిమీ (సరదా పరుగు), 5 కిమీ (టైమ్డ్ పరుగు) మరియు 10 కిమీ (టైమ్డ్ పరుగు) . పరుగుకు నమోదు చేసుకోవడానికి క్లిక్ చెయ్యండి - https://www.ifinish.in/event_details/_Whitathon_Hyderabad_2022

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్ అధిపతి, ఆక్యులర్ ఆంకాలజిస్ట్** డా స్వాతి కలికి మాట్లాడుతూ, "వైటథాన్ టీ-షర్ట్ ఆవిష్కరణకు గౌరవ అతిధిగా వచ్చినందుకు పీవీ సింధుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఆమె మద్దతుతో ఈ కార్యక్రమాన్ని మేము విజయవంతం చేయగలమని, సమిష్టిగా ఏ బిడ్డా అవగాహన మరియు చికిత్స లేకపోవడంవలన కంటి కాన్సరు కారణంగా మరణించకుండా ఉండేటట్లు నిర్ధారించగలమని మేము విశ్వసిస్తున్నాము. ప్రారంభంనుంచీ పరుగుకు

మద్దతునిస్తున్నందుకు మరియు రెటినోబ్లాస్టోమాగురించిన అవగాహన విస్తరించడంలో మాకు సహాయపడుతున్నందుకు వివిఎస్ లక్ష్మణ్ కుకూడా మా మా హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.

పరుగు మొదటి ఎడిషన్ 2018లో 2000+ రన్నర్లతో నిర్వహించబడింది. 2019లోని రెండవ ఎడిషన్లో 2500+ రన్నర్లు, మరియు 2021లోని మూడవ ఎడిషన్లో (వర్చువల్ పరుగు) 350 రన్నర్లు పాల్గొన్నారు. సేకరించిన నిధులతో రెటినోబ్లాస్టోమా ఉన్న పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఎల్విపిఇఐ ఉచిత చికిత్స అందించగలిగింది. కంటి కాన్సర్ చికిత్స చాలా ఖరీదైనది మరియు దీర్ఘకాలం ఇవ్వవలసి ఉంటుంది.

అవగాహన కలిగించవలసిన అవసరం:

- రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) చాలా సాధారణంగా 3 ఏళ్ల వయస్సులోపలి పిల్లలను ప్రభావితం చేస్తుంది (90%)
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటి కాన్సర్ కేసులలో 20 నుంచి 25% భారతదేశంలో ఉన్నాయి, మరియు ప్రపంచవ్యాప్తంగా 50% కేసులలో వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం మరియు సరిపోని చికిత్స కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.
- కణితిని త్వరితంగా గుర్తించి, చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చు; తద్వారా ప్రాణాన్ని, కంటిని, మరియు బిడ్డ చూపును రక్షించవచ్చు.
- గత దశాబ్దంగా, రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరున్న 2000కు పైగా రోగులకు ఎల్విపిఇఐ చికిత్స చేసింది.
- 90% కేసులలో బిడ్డ ప్రాణాన్ని కాపాడటం సాధ్యమయినప్పటికీ, కేవలం 45% కేసులలో మాత్రం చూపును కాపాడగలుగుతున్నాము. దీనికి కారణం కేసును ఆలస్యంగా తీసుకురావడమే.
- అందువలన, పిల్లలలో రెటినోబ్లాస్టోమా సాధారణ లక్షణాలపట్ల అవగాహన కలిగించడం మరియు సకాలంలో వైద్య సంరక్షణ పొందడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు (ముఖ్యంగా యువ తల్లిదండ్రులు) అవగాహన కల్పించడం చాలా ముఖ్యం.

**నిధుల సేకరణ అవసరం:**

- రెటినోబ్లాస్టోమా చికిత్స ఖరీదైనది మరియు దీర్ఘకాలం కొనసాగుతుంది.
- రోగుల కుటుంబాలలో 60 నుంచి 65% చికిత్స ఖర్చును భరించలేరు.
- ఇటువంటి లక్ష్య సంబంధిత కార్యక్రమాలు మరియు విరాళాలనుంచి సేకరించిన నిధుల కారణంగా ఎల్విపిఇఐ పేద కుటుంబాల పిల్లలకు ఉచిత చికిత్స అందించగలుగుతున్నది.

పిల్లలకు చేసే తప్పనిసరి పరీక్షలలో భాగంగా వివరమైన కంటి పరీక్షలు చేర్చే సమయం వచ్చిందనికూడా డా స్వాతి కలికి అన్నారు. ఇన్ఫెక్షన్ అని తోసిపుచ్చగల లక్షణాలగురించి తల్లితండ్రులు మరియు డాక్టర్లకు అవగాహన

**LV Prasad Eye Institute**

కల్పించాలి. తల్లితండ్రులలో మరియు సమాజమంతటిలోనూ ఈ ప్రాణాపాయ వ్యాధిగురించిన అవగాహన పెంచవలసిన అవసరం ఉన్నది.

*పీవీ సింధుతోపాటు శ్రీ కాశీనాథ్ భూస్నుర్మథ్, అధ్యక్షులు & సీఈవో, ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్; డా గుళ్ళపల్లి ఎన్ రావు – స్థాపకులు మరియు బోర్డ్ ఆఫ్ ట్రస్టీల అధ్యక్షులు; డా స్వాతి కలికి, ఆక్యులర్ ఆంకాలజిస్ట్ మరియు అధిపతి – ఆపరేషన్ ఐసైట్ యూనివర్సల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్; డా రాజీవ్ రెడ్డి, ఉపాధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్; మరియు డా మెర్లే ఫెర్నాండెజ్, డైరెక్టర్, కల్లం అంజిరెడ్డి ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టీ-షర్ట్ ఆవిష్కరించారు.*

*మా డైమండ్ స్పాన్సర్: జిటిఎన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్; మా గోల్డ్ స్పాన్సర్స్: జెబవర్ మెడిజిన్టెక్నిక్ జిఎంబిహెచ్, టెక్వేవ్ కన్సల్టింగ్ ప్రై.లి., నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఎన్ఎండిసి) లిమిటెడ్, ఆప్టిమస్ డ్రగ్స్ ప్రై.లి.; మా సిల్వర్ స్పాన్సర్స్: జాయ్అలుక్కాస్ ఫౌండేషన్, విజన్ ఆర్ఎక్స్ లాబ్ ప్రై.లి. మరియు నోవా ఐవేర్ మరియు ఎస్సిలార్ ఇండియా ప్రై.లి.; మా బ్రాంజ్ స్పాన్సర్స్: బయోమెడిక్స్ ఆప్టోటెక్నిక్ & డివైజెస్ ప్రై.లి. మరియు ఎన్టోడ్ ఫార్మాస్యూటికల్స్ లి. లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. మా మద్దతుదారులు డెల్టా లెన్స్ ప్రై.లి., అక్యుటిక్ కన్సల్టింగ్ ఇంజనీర్స్, ఏషియన్ సర్జికల్ కంపెనీ మరియు ఏషియన్ ఇంజినీరింగ్ కంపెనీ, అలంకార్ ట్రేడర్స్ మరియు ఓం తావో సైంటిఫిక్ ఆపరేటస్ కుకూడా మా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.*

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 262 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.